

సిపిఎం విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వి.నాగరాజు

'సిద్ధం'గా 'రాజీ'నామా !

ప్రజాశక్తి - తిరుపతి

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో వాలంటీర్లు ఎలక్షన్ విధుల్లో పాల్గొనకూడదంటూ ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గిన పలువురు వాలంటీర్లు ' సిద్ధం ' అంటూ పెద్ద ఎత్తున రాజీనామాలు చేస్తుండటం చర్చనీయాంశంగా మారుతోంది. ఇప్పటికే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వందమందిపైనే రిజైన్ చేసినట్లు అధికార వర్గాల సమాచారం. రెండు రోజుల వ్యవధిలో దాదాపు 50 మంది రాజీనామా చేసి ఎన్నికల ప్రచారంలోకి దిగుతుండటం గమనార్హం. వీరికి ' రాబోయేది మన పార్టీనే. మీ భవిష్యత్తుకు పూచీ మాది. ఒకవేళ ప్రతిపక్ష పార్టీ అధికారంలోకి వస్తే మీకు వాలంటీర్ల జాబ్ లు వుండవు కదా!. " అంటూ అధికార పార్టీ నేతలు అభయం ఇస్తూ ఎన్నికల ముగ్గులోకి దించుతుండడం గమనార్హం.

వాలంటీర్లు అధికార పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో, పార్టీ ప్రచారాల్లో పాల్గొనటం రివాజుగా మారిన నేపథ్యంలో

ఎన్నికల్లో యాక్టివ్‌గా వాలంటీర్లు
ఉమ్మడి జిల్లాలో వందమందిపైనే రిజైన్

వి.కోటలో రెండు రోజుల క్రితం రాజీనామా చేసిన వాలంటీర్లు

టీడీపీ నేతలు ఈసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ నేతలు అధికారులను కోరారు. దీనిపై స్పందించిన ఇసి ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండాలని వాలంటీర్లను ఆదేశించింది. ఆయా జిల్లా కలెక్టర్లకు నోటీసులు జారీ చేసి ఎన్నికల ప్రక్రియలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాలంటీర్లు ఉండరాదు అంటూ హుకుం జారీ చేసింది. అయితే ఇదేమి పట్టని అధికార యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరించిన నేపథ్యంలో మరోసారి ఈసీ కొరఢా జులిపించింది. ఇక లాభం లేదని అధికార పార్టీ నేతలు వాలంటీర్లు ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. "రాబోయేది మన పార్టీయే కదా.. మీకెందుకు భయం. మీకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తాం. ఈసారి గంపగుత్తగా ఓట్లు అన్ని మనకే పడేలా చేసే బాధ్యత మీది. రాజీనామాలు చేసి ధైర్యంగా ఎన్నికల్లోకి రండి"అంటూ బహుమతులు ఇచ్చి మరి ఆహ్వానిస్తున్నారు. మరికొందరిని నయాన్నోభయాన్నో తమ దారికి తెచ్చుకుని రాజీనామాలు చేయిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి ఊతమిస్తూ రెండు రోజుల కాలంలో పెద్ద ఎత్తున వాలంటీర్లు రిజైన్ చేయడం గమనార్హం.

ఈ నేపథ్యంలో వాలంటీర్లపై టీడీపీ నేతల విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. టీడీపీ నేత బొజ్జల సుధీర్ వాలంటీర్లపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. బొజ్జల సుధీర్ స్థానికంగా మాట్లాడుతూ వాలంటీర్లను జిహాదీలతో పోల్చారు. ఈ వ్యాఖ్యలపై వాలంటీర్లు మండిపడుతున్నారు. తమపై చేసిన ఈ వ్యాఖ్యలను ఆయన వెనక్కి తీసుకోవాలని వాలంటీర్లు డిమాండ్ చేస్తున్నారు.

చర్చిల్లో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం), యంత్రాంగం

తిరుపతి నగర పరిధిలోని కనక భూషణ్ లేఅవుట్ లో గల షేకీనా చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా సీనియర్ పాస్టర్ అరుల్ అరసు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఘనంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలో జోయల్, శామ్యూల్, చరణ్ చందు పాల్గొన్నారు. పుత్తూరు చర్చి ఆఫ్ క్రైస్ట్, సిఎస్ఐ లూథరల్, ఈసిఐ పెంతుకోస్త సంఘాల ద్వారా చర్చిలో స్టాన్ సెల్వం ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. మనిషి చనిపోయేంత వరకూ సమాజానికి, ప్రజలకు సేవ చేయాలన్నారు. గూడూరు ఎస్ఎల్‌సి చర్చి, సార్వత్రిక ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు నిర్వహించారు. కోట మండలంలోని చెందోడు గ్రామంలోని సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ దయాకర్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. బుచ్చినాయుడు కండ్రిగ మండలం బీసీ కాలనీ జి.సిలువ ప్రార్థన మందిరంలో పాస్టర్ వెంకీ ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. చిన్నగొట్టిగల్లు మండలంలోనూ ప్రార్థనలు చేశారు.

బీజేపీ శక్తులను ఓడించండి : సిపిఎం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, దాని కూటమి శక్తులను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. అసమానతలు లేని అభ్యుదయ భారత సమాజ నిర్మాణానికి జత కట్టిన ఇండియా కూటమిని గెలిపించాలని సూచించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శుక్రవారం సిపిఎం జిల్లా ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వందవాసి నాగరాజు మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడటంలో మోదీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని విమర్శించారు. మోడీ పాలనలో నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం పెరిగిపోయిందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ తిరగబడ్డ నాయకులపై ఈడి, ఈసీ, సిబిఐలను ప్రయోగించి అణగదొక్కే ప్రయత్నం చేసిందని విమర్శించారు. ఏపీ విషయంలోనూ తీరని అన్యాయం చేసిన ఎన్డీఏ కూటిమితో ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేనలు జతకట్టడం సిగ్గుచేటు అన్నారు. మోడీ విధానం దేశానికి ప్రమాదమని హితవు పలికారు. హిందుత్వ నినాదంతో మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీ, దాని కూటమి శక్తులనుతిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. నాయకులు కందారపు మురళి, అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్, గంధం మణి, పెనగడం గురవయ్య, వెలివేంద్రం, రాజాపాల్గొన్నారు.

అబాకస్ పోటీల్లో జనమాల గురుసాత్విక ప్రతిభ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అబాకస్ పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన జనమాల గురు సాత్విక విశేష ప్రతిభ కనబరిచారు. తమిళనాడు రాజధాని చెన్నైలో ఉన్న అమృత ఆర్గనైజేషన్ వారు ఇటీవల 22వ అంతర్జాతీయ ఆన్ లైన్ అబాకస్ పోటీలు నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని లిటిల్ మాస్టర్ అబాకస్ విద్యా సంస్థలో శిక్షణ పొందుతున్న జనమాల గురుసాత్విక ఈ పోటీలో పాల్గొని ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ అవార్డు గెలుచుకుంది. అవార్డు గెలుచుకున్న జనమాల గురు సాత్వికను పలువురు అభినందించారు. గురు సాత్విక మరిన్ని అవార్డులు గెలుచుకోవడంతో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - ఓజిలి

ఈ విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలలలో చేరేందుకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఓజిలి మండలం లోని చిల్లమానుచేను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ జ్యోతి ప్రసాద్ శుక్రవారం పేర్కొన్నారు. 5, 6, 7, 8వ తరగతి, అలాగే ఇంటర్, డిగ్రీలో ప్రవేశాలకు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 25వ తేదీ ప్రవేశ పరీక్ష కోసం రాత పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఇందులో విద్యార్థులకు వచ్చిన మార్కులలో మెరిట్ ఆధారంగా చేసుకొని సీట్లు భర్తీ చేస్తామని తెలియజేశారు.

జనసేనలోకి ఆర్కాట్ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

తిరుపతి అనంత వీధి నందు రాష్ట్ర బలిజసేన అధ్యక్షులు ఆర్కాట్ కష్ణ ప్రసాద్ ని తిరుపతి జనసేన అసెంబ్లీ అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఆదేశాలమేరకు అరణి శివ, జనసేన నగర ఉపాధ్యక్షురాలు మలిశెట్టి లక్ష్మి కలిసి పుష్పగుచ్ఛము అందించి శాలువాతో సత్కరించి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్కాట్ కష్ణ ప్రసాద్ సానుకూలంగా స్పందించి తన అనుచరులతో చర్చించి త్వరలోనే తాను జనసేన పార్టీలో జాయిన్ అవుతానని చెప్పారు. ఈ సందర్భంగా జెఏంసి శివ మాట్లాడుతూ ఆర్కాట్ కష్ణ ప్రసాద్ లాంటి ఒక మంచి మనసున్న వ్యక్తి పేదలకు సహాయం చేసే గుణం ఉన్న లీడర్ జనసేన పార్టీలోకి రావడం చాలా సంతోషమని అన్నారు.

బ్రాండ్ల పేరుతో నకిలీల స్వైరవిహారం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

పెద్దపెద్ద బ్రాండ్ల పేరుతో నకిలీలు ప్రస్తుతం మార్కెట్లో సైర విహారం చేస్తున్నారని ఎన్డిటి ఉమెన్స్ యూనివర్సిటీ స్టడీస్ అండ్ రీచార్జ్ ఇన్ హోం సైన్స్ ఫ్యాకల్టీ లెక్చరర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మీనా మెహత తెలిపారు. ఓ ప్రైవేటు హోటల్లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగములో నకిలీలు అనేది పరిశ్రమల పై సైతం విధ్వంసం సష్టిస్తున్నాయన్నారు. పెద్దపెద్ద బ్రాండ్ కంపెనీలు కూడా ఉన్నాయన్నారు. ఉదాహరణకు శీతల పానీయాలు రాత్రుల్లో దంతాలను సైతం కరిగిస్తాయని అపోహలను సష్టించారని, దీనిపై అనేకసార్లు వివరణ ఇచ్చి ఇది తప్పని నిరూపించిన, అసత్యపు ప్రచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. అలాంటి కోవలోనే పామాయల్ పై కూడా రూమర్లు సష్టించారని పేర్కొన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ద్వారా పామాయిల్ పరిశ్రమలనే దెబ్బతీసేలా వ్యవహరించడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించేందుకు, వాస్తవికతను వారు ముందు ఉంచామని, నకిలీల వల్ల అనేకమంది నష్టపోతున్నారని తెలిపారు. దీని రూపు మాపేందుకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలు అపోహాలను నమ్మవద్దని సూచించారు.

వేసవిలో తిరుపతికి ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఇంటర్, పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాయి. ఇక సెలవుల సీజనే. ఈ నేపథ్యంలో నగరవాసులంతా పల్లెకు ప్రయాణం కట్టేందుకు రెడీ అవుతుంటారు. అలాంటి వారికి రైల్వే శుభవార్త చెప్పింది. వేసవి సెలవుల సమయంలో రైళ్లు కిక్కిరిసిపోతాయి. రిజర్వేషన్లు చేద్దామన్నా వెయిటింగ్ లిస్ట్ చాంతాడంత ఉంటుంది. ఈ నేపథ్యంలో రైలు ప్రయాణికులకు ఊరటనిస్తూ దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి సీజన్లో ప్రయాణికుల రద్దీని దష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్ల సర్వీసులను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. వేసవిలో ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో 32 ప్రత్యేకరైలు సర్వీసులను దక్షిణ మధ్య రైల్వే పొడిగించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు ప్రాంతాలకు నడిచే ప్రత్యేక రైలు సర్వీసులను దక్షిణ మధ్య రైల్వే అధికారులు పొడిగించారు. ముఖ్యంగా తిరుపతికి నడిచే పలు ప్రత్యేక సర్వీసులను దక్షిణ మధ్య రైల్వేపొడిగించింది.

తిరుపతి- అకోలా, అకోలా- తిరుపతి,
తిరుపతి- పూర్న, పూర్న- తిరుపతి,
హైదరాబాద్- నర్సాపూర్, నర్సాపూర్- హైదరాబాద్,
తిరుపతి- సికింద్రాబాద్, సికింద్రాబాద్- తిరుపతి,
కాకినాడ- లింగంపల్లి టౌన్, లింగంపల్లి టౌన్- కాకినాడ,
నర్సాపూర్- బెంగళూరు, బెంగళూరు- నర్సాపూర్

ఇలా.. మొత్తం 32 ప్రత్యేక సర్వీసులను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు.



శ్రీసిటీ మోండెలెజ్ పరిశ్రమ అంబులెన్స్ వితరణ

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

శ్రీసిటీలోని క్యాడ్‌బరీ డైరీ మిల్క్, ఓరియో, బోర్నవిటా వంటి దిగ్గజ బ్రాండ్‌ల తయారీ పరిశ్రమ మోండెలెజ్ ఇండియా, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) లో భాగంగా శుక్రవారం సూళ్లూరుపేట కమ్యూనిటీ ప్రభుత్వ ఆసుపత్రికి రూ.30 లక్షల విలువైన అధునాతన వసతులు కలిగిన నూతన అంబులెన్స్‌ను వితరణగా ఇచ్చింది. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డియంహెచ్ఓ డాక్టర్ శ్రీహరికి మోండెలెజ్ ప్లాంట్ డైరెక్టర్ అమిత్ జైన్ అధికారికంగా అంబులెన్స్ తాళాలను అందజేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత చర్యల ద్వారా ఈ ప్రాంతంలో ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను బలోపేతం చేయడంలో తమ కంపెనీ నిబద్ధతను ఇది ధవీకరిస్తుందంటూ ఈ సందర్భంగా అమిత్ జైన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కష్ణ చైతన్య, షణ్ముగ పొన్నుసామి సహా మోండెలెజ్ కు చెందిన పలువురు ఉన్నతాధికారులు, శ్రీసిటీ జనరల్ మేనేజర్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదిమూలం తప్ప ఎవరైనా ఓకే

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఐదేళ్లుగా వైసిపిలో ఉండి అక్రమాలకు పాల్పడిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలం ప్రజా వ్యతిరేకిగా పేరు తెచ్చుకున్నారని, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన్ని మార్చితే తప్ప తెలుగుదేశానికి గెలుపు సాధ్యం కాదని నియోజకవర్గ టిడిపి అసమ్మతి నాయకులు సూచించారు. తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్లో సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన టిడిపి నాయకులందరూ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిమూలం గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ఎమ్మెల్యేగా ఉంటూ టిడిపి నాయకులపై, కార్యకర్తలపై అనేక దాడులు దౌర్జన్యాలు చేశారన్నారు. ఇసుక అక్రమ రవాణా, మద్యం అక్రమ విక్రయాలు వంటి అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని, నియోజకవర్గంలోని ఆశా వర్కర్లను, అంగన్వాడీలను, స్టోర్ డీలర్లను సైతం అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. అలాంటి వ్యక్తిని టిడిపిలోకి ఆహ్వానించి వెంటనే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో, అతనితో కలిసి పని చేసేందుకు కింద స్థాయి నాయకులు కార్యకర్తలు ఎవరు సిద్ధంగా లేరన్నారు. ప్రజల్లో ఆయనపై పూర్తి వ్యతిరేకత ఉందని, జిల్లాలో టిడిపికి కంచుకోటైన

టిడిపి అసమ్మతి గ్రూప్

సత్యవేడు నియోజకవర్గంలో ఆదుమూలాన్ని ఎంపిక చేయడం వల్ల, వైసీపీకి బంగారు పళ్లెంలో ఎమ్మెల్యే సీటు ఇచ్చినట్లేనని ఎద్దేవా చేశారు. ఒక్క ఆదిమూలం తప్ప మిగతా ఎవరిని ఎంపిక చేసిన నియోజకవర్గ మొత్తం అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు గ్రూపులు అన్ని విడనాడి ఐక్యంగా పనిచేసి, టిడిపి ఎమ్మెల్యేని గెలిపించుకుంటామని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మరొక్కసారి సత్యవేడు అభ్యర్థి విషయంలో పునరాలోచించాలని, వేరే వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. కన్నయ్య నాయుడు, మధు నాయుడు, వరలక్ష్మి, ఉమారాణి పాల్గొన్నారు.

మోహన్ బాబు యూనివర్సిటీలో గూగుల్ సర్టిఫికేషన్ కోర్సులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

పద్మశ్రీ డాక్టర్ మోహన్ బాబు స్థాపించిన మోహన్ బాబు యూనివర్సిటీలో గూగుల్ సర్టిఫికేషన్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు ఆ విశ్వవిద్యాలయం ప్రో ఛాన్సర్ మంచు విష్ణు తెలిపారు. ఇటీవల జరిగిన ఆ విశ్వవిద్యాలయం వార్షికోత్సవంలో ప్రముఖ సినీ నటులు మోహన్‌లాల్, ముఖేష్ రిషి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కోర్స్ వివరాలను వెల్లడించారని తెలిపారు. అందర్నీ కలుపుకొని సాధికారతతో కూడిన విద్యుని అందించాలని లక్ష్యంతో మోహన్ బాబు ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించారన్నారు. విద్య ద్వారా రాయలసీమ ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తికీ ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైసిపిలో 'గ్రూపుల' దాడులు

ప్రజాశక్తి - కెవిబిపురం

ఎన్నికల సమయంలో వైసిపిలో గ్రూపుల దాడులు పెరిగాయి. కెవిబిపురం మండలం పాతపాళెం గ్రామానికి చెందిన బీసీ సెల్ మండల కన్వీనర్ అగ్రహారం హరిబాబుపై సొంత పార్టీ నేతలు విచక్షణా రహితంగా గురువారం రాత్రి దాడి చేశారని బాధితుడు మీడియాకు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసి తిరుపతిలో చికిత్స చేయించుకున్నట్లు తెలిపారు. పాతపాళెం గ్రామానికిచెందిన హరిబాబు వైఎస్ఆర్‌సిపి మండల బీసీ సెల్ అధ్యక్షులుగా, ఆదర్శ పాఠశాల కెవిబిపురం ఛైర్మన్‌గా ఉన్నారు. ఎంపిపి మునిలక్ష్మి భర్త నందకుమార్ ముఖ్య

బీసీ సెల్ నేత హరిబాబుపై దాడి

అనుచరుడిగానూ పేరుంది. అయితే మూడు నెలలుగా ఎంపిపి భర్తతో విభేదించి సొంత అనుచరగణం ఏర్పాటు చేసుకుని, వేరుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎంపి, ఎంఎల్ఎ అభ్యర్థులను గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం చేపట్టానన్నారు. ఎంపిపి భర్త వల్ల పార్టీకి దూరమైన అందరినీ కలుపుకున్నందున తనపై ఉన్న అక్కస్సుతో మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, నందకుమార్లు వారి ముఖ్య అనుచరుడైన ఓళ్లూరు గ్రామానికి చెందిన జాకీర్ హుస్సేన్‌ను ఉసిగొల్పి దాడిచేయించారని వాపోయాడు. మండల నాయకులను విభేదించానన్న అక్కస్సుతో తనపై హత్యాయత్నానికి పాల్పడ్డారని మీడియాకు తెలిపారు. హరిబాబుపై దాడిజరిగితే ఆయన్ని పరామర్శించలేదని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి నూకతోట రాజేష్‌ను రాగిగుంట వాసులు అడ్డుకున్నారు. అదే మండలానికి చెందిన బీసీ నాయకులు రంగంలోకి దిగి బాధితుని పరామర్శించి, తాను ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి వస్తానని ప్రకటించినట్లు తెలుస్తోంది.

కష్టం మాది...పదవులు మీకా..!

ప్రజాశక్తి -రామచంద్రపురం

అనుపల్లి వైసీపీలో వర్గ బేధాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఎన్నికలప్పుడు కష్టపడేది మేము..... పదవులు, కాంట్రాక్ట్ వర్కులు, గుర్తింపు ఇచ్చేది వారికేనా...... అలాంటప్పుడు మేము ఎందుకు కష్టపడాలి. మాకు ఫలితం ఎక్కడ....? అంటూ తాటి రెడ్డి వెంకట్ రెడ్డి, బోడురెడ్డి నిరంజన్ రెడ్డి, ఎద్దుల రాజయ్య గ్రూపు.....మండల వైసిపి కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి గ్రూపుపై చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎదుట అసంతప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలంలోని డివిజన్ల వారీగా నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

అనుపల్లి వైసీపీలో గ్రూపుల హోరు
ఎంఎల్ఏ అభ్యర్థి ఎదుటే రచ్చ

సాయంత్రం ఐదు గంటలకు నెత్తుకుప్పం డివిజన్ కు సంబంధించి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మండల వైసీపీ కన్వీనర్ వై చంద్రశేఖర్ రెడ్డికి వ్యతిరేకంగా తాతిరెడ్డి వెంకటరెడ్డి వర్గం పంచాయతీకి మంజూరైన అభివద్ధి పనులను కార్యకర్తలకు ఎవరికి ఇవ్వకుండా....... అన్ని పనులను అతనే చేసి సంపాదించుకుంటున్నాడు. పక్కా గహాలు, ఇంటి స్థలాలు, పింఛన్లు, గహ సారుదులు నియామకంలో ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జోక్యం చేసుకొని సర్దుబాటు చేసి..... అనుపల్లి పంచాయతీకి సంబంధించిన ఆత్మీయ సమావేశం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుందామని ఇరు వర్గాలతో చర్చించి సమావేశాన్ని అర్ధాంతంగా ఆపివేశారు. దీంతో అనుపల్లి వైసీపీలో ముసలం ఏర్పడటం ఖాయమని పలువురు నాయకులు కార్యకర్తలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

చంద్రబాబుకు ఓటమి తప్పదు: భూమన కరుణాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఈ ఎన్నికల తర్వాత చంద్రబాబు పార్టీ కనపడే పరిస్థితి లేదని, టిడిపి, జనసేన పార్టీలకు జగనన్న సమాధి కట్టబోతున్నారని తిరుపతి సిట్టింగ్ ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని ఎంఆర్‌పల్లిలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పూటకోఅబద్దం చెబుతూ, రోజుకో అసత్యం మాట్లాడుతూ ప్రజలను మోసగిస్తున్నారన్నారు.

అభినయ్‌రెడ్డిని గెలిపించాలని భూమన కరుణాకర్‌రెడ్డి ప్రచారం

అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు నిష్ణాతుడన్నారు. గత 30 ఏళ్లుగా చంద్రబాబు మోసాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. సంక్షేమ లబ్ది పొందిన వారంతా చంద్రబాబుకే ఓటు వేస్తారన్న విషయం తెలుసుకోవాలన్నారు.

వరప్రసాద్, శ్రీనివాసులును గెలిపించండి : కూటమి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరపతి ఎంపీగా వరప్రసాద్ను, ఎమ్మెల్యేగా ఆరని శ్రీనివాసులను గెలిపించాలని జనసేన- బిజెపి -టిడిపి కూటమి నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ఓ ప్రైవేటు హోటల్లో అభ్యర్థుల పరిచయ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ మాట్లాడుతూ జగన్ అరాచక విధానాలు నచ్చకే పార్టీ వీడానని, జగన్ ఎస్సీలను వాడుకుని వదిలేశాడన్నారు. ఎస్సీలకు ఒకసారి టికెట్ ఇస్తే మరోసారి అవకాశం ఇవ్వలేదన్నారు. 27మంది దళిత ఎమ్మెల్యేలను జగన్ మార్చాడని, పార్టీలో , ప్రభుత్వంలో పదవులన్నీ రెడ్లకే జగన్ ఇచ్చాడని గుర్తు చేశారు. సామాజిక న్యాయం పేరుతో బీసీలను జగన్ వాడుకుని వదిలేసాడన్నారు. కేవలం దళితుడైనందునే తనను ఎంపీ నుంచి ఎమ్మెల్యేకి, ఎమ్మెల్యే నుంచి ఇంటికి పంపాడన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ రాయాలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో 72 సీట్లు ఉంటే జగన్ బలిజలకు ఒక్క సీటు ఇవ్వలేదన్నారు. రిజర్వ్ సీట్లు మినహా అన్ని సీట్లు రెడ్ల కే కేటాయించారు. అలాంటి వైసీపీని ఓడించి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.


తిరుపతిలో కూటమి అభ్యర్థుల పరిచయ కార్యక్రమం

అధికార పార్టీకి కోడ్ వర్తించదా: మనోహర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోడ్ వర్తించదా అని జనసేన చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జి దేవర మనోహర్ ప్రశ్నించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రేణిగుంట మండల పరిధిలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాములలో దాదాపు 45 కోట్ల విలువైన ప్రచార సామాగ్రిని ఎన్నికల అధికారులు సీజ్ చేయడం జరిగిందన్నారు. వీటిని గుర్తించి ఎన్నికల అధికారులకు సమాచారం ఇచ్చిన ప్రతిపక్ష పార్టీలపై కేసులు బనాయించడానికి విఫల ప్రయత్నాలు చేశారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 45 కోట్లతో ప్రజా ప్రయోజనమైన అభివద్ధి పనులు చేసి ఉండొచ్చు కదా అని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హితవు పలికారు. వెంటనే ఎన్నికల సంఘం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అనర్హులుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. టిడిపి నేత దొడ్ల కరుణాకర్ రెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షులు కిషోర్, హరీష్, సాయి పాల్గొన్నారు.

ప్రజాగళం సభ జయప్రదానికి సహకరించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తిలో శనివారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగళం సభ విజయవంతానికి సహకరించాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ను శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఆయన కార్యాలయంలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజాగళం సభకు రావాలని ఆహ్వానించారు. బీజేపీ శ్రేణులు అందరూ ఈ సభకు హాజరయ్యే విధంగా చూడాలని కోలా ఆనంద్ కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు కోలా ఆనంద్ అంగీకరించారు. ఇక టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా ప్రకటించబడిన బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని కోలా ఆనంద్ సన్మానించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీవీనాయుడు, సత్రవాడ మునిరామయ్య, కోలా ఆనంద్, వినుత కోటా అందరం కలసి ఈ ఎన్నికల్లో పని చేస్తామన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రికి దారేది?

- నిబంధనలు విస్మరించి వాహనాల పార్కింగ్
- దారి లేక అత్యవసర వాహనాలకు అవస్థలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు వైద్య విధాన పరిషత్ ఆస్పత్రికి దారి లేక అత్యవసర వాహనాల ప్రవేశానికి గంటలు తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. నిబంధనలు విస్మరించి ద్విచక్ర వాహనదారులు ఆస్పత్రి ప్రధాన ప్రవేశ గేటుకు అడ్డంగా నిలబెడుతుండడంతో మనుషులు సైతం ఆస్పత్రి లోనికి వెళ్లాలన్నా, బయటకు రావాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మెయిన్ గేటు వద్ద పట్టణం, చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న వారు, ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు ద్విచక్ర వాహనాలను ప్రభుత్వ ఆస్పత్రికి వద్ద నిలిపి వెళ్లిపోతున్నారు. ఏదైనా ప్రమాదాలకు గురై 108 వాహనాల్లో అత్యవసరంగా ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకొచ్చిన వాళ్లు వెళ్లేందుకు దారి లేక పడరాని పాట్లు పడుతున్నారు. ఈ కారణంగా నిత్యం రోగులకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ డాక్టర్లు వాహనాలు లోపల ఉంచకూడదని పలుసార్లు వాహన దారులకు హితవు చెప్పినా లోపలే వాహనాలు పార్కింగ్ చేసి వెళుతుండడంతో ఇబ్బందికరంగా ఉందని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేసినా వాహనదారులు ఘర్షణ పడి వాహనాలను పార్కింగ్ చేసి ఆవరోధం కలిగిస్తున్నారని వైద్యులు, రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా వాహనాలు పార్కింగ్ లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. లేకుంటే ఆందోళన చేపడుతామని స్థానికులు హెచ్చరించారు.

వాహనాల పార్కింగ్ చేయడంతో దారి కరువైన ప్రభుత్వ ఆస్పత్రి

క్రైం న్యూస్

కోడి పందెం రాయుళ్ల అరెస్ట్

ప్రజాశక్తి -కోట: కోట మండలంలోని రుద్రవరం గ్రామ సమీపంలో శుక్రవారం కోడి పందేలు నిర్వహిస్తుండగా స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి చాకచక్యంగా దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుండి మూడు కోళ్లు, 2,200 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని స్థానిక కోట ఎస్ఐ పి నాగబాబు తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది, రైటర్ సుబ్బారావు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో గుజరాత్ హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందించారు.

శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న గుజరాత్ హైకోర్టు జడ్జి

పోలీసుల కవాతు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ఎన్నికల నేపథ్యంలో ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛా వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు భరోసా కల్పిస్తూ బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ఎస్ఐ వెంకట నరసింహ ఆధ్వర్యంలో 30 మంది కేంద్ర బలగాలతో శుక్రవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా నగదు తరలింపులను అరికట్టేందుకు, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్ర బలగాలు మండలంలో మోహరించాయని తెలిపారు. ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన శిక్షలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

రామచంద్రాపురం: సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో చంద్రగిరి సబ్ డివిజన్, తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ తమీం అహ్మద్ ఆధ్వర్యంలో పేరూరు పంచాయతీ లో హరిపురం కాలనీ, జనార్దన్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, పేరూరు ప్రాంతాల పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతుల్ని చేసేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కవాతు (ఫ్లాగ్ మార్చ్) ను శుక్రవారం నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే ధ్యేయంగా పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఎస్ఐ లు నాగేంద్రబాబు, వెంకటరమణ, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

పరుశురాంను పరామర్శించిన భరత్ రెడ్డి

ప్రజాశక్తి - తొట్టంబేడు: మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతూ తిరుపతి రష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తొట్టంబేడు మండలం కొండ్రాజుపల్లెకు చెందిన పరుశురాం, వెంకట్రామయ్యను జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పరుశురాం, వెంకట్రామయ్య త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. కలవగుంట భరత్ రెడ్డి వారికి తనవంతు ఆర్థికసాయం చేశారు. పండ్లు, బ్రెడ్ అందించారు. ఈ కార్యక్రమంలో మహేష్ నాయుడు, హరినాయుడు, పాండు, వెంకటేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సొంత గూటికి మస్తాన్ యాదవ్

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి బంగ్లాలో డాక్టర్ మస్తాన్ యాదవ్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. టిడిపిని వదిలి వైసిపి గూటికి చేరుకున్న డాక్టర్ మస్తాన్ యాదవ్ విలేకరుల సమావేశంలో పలు ఆశ్చర్యకరమైన విషయాలను వెల్లడించారు. ఇంతకాలం దాగి ఉన్న మనసులో భావాలు పంచుకున్నారు. బీసీలకు టిడిపిలో కష్టపడినా ఫలితం లేదని తెలుసుకుని 'మానవత్వం నువ్వే జగనన్న' అంటూ గతంలో పాదయాత్రలో ఆయనకు సేవ చేసిన సమయంలో చూపిన ఆత్మీయతను నమ్ముకొని గుర్తుచేస్తూనే వైసిపిలో చేరానని పేర్కొన్నారు. టిడిపిలో బీసీలకు సామాన్యులకు న్యాయం జరగలేదని వైసీపీలో జరుగుతుందనే నమ్మకంతో 'మనసు ఇక్కడ.. మనసు అక్కడ' ఉండడం కంటే వైసీపీలో చేరడమే మంచిదని భావించే తరుణంలో జగన్ ఆహ్వానం మేరకు తాడేపల్లికి వెళ్లి సొంత గూటికి చేరానని తెలిపారు. టిడిపిలో పని కష్టపడి పని చేసి మోసపోయానని కనీసం వెంకటగిరి నియోజకవర్గ టిక్కెట్టు అభ్యర్థిని ప్రకటించిన తర్వాత కూడా చెప్పకపోవడం బాధాకరమని అందుకే సొంతింటికి చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్ కుమార్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు అభ్యర్థి గురుమూర్తి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలోని, నెన్నూరు పంచాయతీ నెన్నూరు గ్రామానికి చెందిన వైసిపి సానుభూతిపరుడు ఐ శివ నారాయణ రెడ్డి వైసీపీని వీడి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో శుక్రవారం చేరారు. పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని పులివర్తి నాని మాట ఇచ్చారు. పులివర్తి నాని పోరాట పటిమకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు, పులివర్తి నాని విజయానికి కృషి చేస్తానని శివ నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కే మధుసూదన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, జయచంద్ర నాయుడు, కే రాఘవేంద్ర నాయుడు పాల్గొన్నారు.

తనపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ మురగ యాదవ్ (కుమారస్వామి)తో పాటు ఆయన అనుచరులు రామకృష్ణారెడ్డి, లోకనాథరెడ్డి, రామకృష్ణ శెట్టి, దుర్గ ప్రసాద్, బాలకృష్ణ యాదవ్, ఢిల్లీ ప్రసాద్ యాదవ్, మురళి శెట్టి, నారాయణ, కన్నయ్య, విజయ్ కుమార్, జాకీర్, వెంకట ముని యాదవ్, మణి, రవి శెట్టి, మహేష్, ముని యాదవ్, వెంకటేష్, తేజశెట్టి, చంద్రశేఖర్ శెట్టి శుక్రవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పులివర్తి నాని వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తమపై నమ్మకంతో పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

వీల్ చైర్ పై పులివర్తి సుధా రెడ్డి ప్రచారం

ప్రజాశక్తి -రామచంద్రాపురం: (చంద్రగిరి): చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) గెలుపు కోసం సతీమణి పులివర్తి సుధా రెడ్డి చంద్రగిరి మండలంలోని ఎ.రంగంపేట గ్రామంలో వీల్ చైర్ లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలుకు గాయమైనా లెక్క చేయకుండా ఆమె టిడిపి ఉమ్మడి మేనిఫెస్టో లోని పథకాలను ప్రజలకు వివరిస్తూ సమస్యలు తెలుసుకుని, భరోసా కల్పిస్తూ టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విజయానికి కృషి చేయాలన్నారు. పులివర్తి సుధా రెడ్డి వీల్ చైర్ పై కూర్చుని ఇంటింటి ప్రచారం చేస్తున్న తీరు ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు భూపతి, దేవిలాల్, సుబ్రహ్మణ్యం యాదవ్, వేణు రాయల్, పచ్చిపాల వెంకటరమణ, భూలక్ష్మి, వేణుగోపాల్ రెడ్డి, పలని,వాసు రాయల్, చంగల్ రాయల్ ఆచారి, జ్ఞాన శేఖర్ పాల్గొన్నారు.

వేడుకగా బాలికల ఎస్‌టి గురుకుల వార్షికోత్సవం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెండో పట్టణంలోని ఏపీటీడబ్ల్యూఆర్ ఎస్టి బాలికల గురుకుల పాఠశాల ఎనిమిదవ వార్షికోత్సవం శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్టి వెల్ఫేర్ ఆఫీసర్ సూర్యనారాయణ, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్, మయూరి స్వీట్స్ అధినేత బండి శ్యామ సుందర రావు(మయూరి శ్యామ్ యాదవ్), ప్రభుత్వ పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ కె రవి కృష్ణ, డాక్టర్ ఎస్ఆర్ కె స్కూల్స్ అధినేత పి కృష్ణ మూర్తి, గూడూరు రైల్వే స్టేషన్ చీఫ్ కమర్షియల్ బుకింగ్ సూపరువైజరు ఆరేటి వేంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పిల్లలు ఎంతో క్రమశిక్షణతో భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఉన్నత విద్య అభ్యసించి బంగారు భవిష్యత్తు ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రుల కల నెరవేర్చాలని సూచించారు. ఈ సందర్భంగా మెరిట్ విద్యార్థులకు, విద్యా సంవత్సరంలో అత్యధిక హాజరు శాతం కలిగిన వారికి ఉత్తమ ప్రశంస పత్రాలతో పాటు మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధన బాబు, గురుమూర్తి,పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ సునీత, పేరెంట్స్ కమిటీ వైస్ ఛైర్మన్ మల్లీశ్వరి, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

జ్ఞాపికలు స్వీకరిస్తున్న విద్యార్థినులు

ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి: తహశీల్దారు

ప్రజాశక్తి -కోట : ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తహశీల్దారు నాగరాజారావు, ఎంపిడివో శంకరయ్య కోరారు. కోట ఎంపీడీవో కార్యాలయం నుండి కోట ఆర్టీసీ బస్టాండ్ వరకు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పలువురు విద్యార్థులతో కలిసి ఓటర్లకు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఓటు వేసే వారికి భావోద్వేగాలు ముఖ్యం కాదని, భవిష్యత్తు పై ఆశ, విశ్వాసంతో కూడిన ఆలోచన ముఖ్యమన్నారు. 'అభివృద్ధికి ఓటు వేద్దాం.. మన పట్టణాన్ని అభివృద్ధి మార్గంలో మార్చే వారికి ఓటు వేద్దాం..ఓటు మన గౌరవం' అని అవగాహన కల్పించారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైందని, మన ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని, 'ఓటు అమ్ముకోకు–బానిసకాకు, ప్రజాస్వామ్యానికి పునాది ఓటు' అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోట ఎస్ఐ నాగబాబు, డిప్యూటీ తహశీల్దారు మల్లికార్జునరావు, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఉండాలి

పోలీసులకు డిఎస్‌పి ఆదేశం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: చెక్ పోస్టుల వద్ద నిఘా పకడ్బందీగా నిర్వహించాలని డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి పోలీసులను ఆదేశించారు. బుచ్చినాయుడు కండ్రిక పోలీస్ స్టేషన్‌ను ఎస్ఐ వెంకట నరసింహం ఆధ్వర్యంలో డిఎస్‌పి ఉమా మహేశ్వర్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ కేసులు వివరాలను స్టేషన్ సిబ్బంది కొరత, వివిధ రకాల విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 'పోలీస్ స్టేషన్లో పాత కేసులు ఎన్ని కేసులు నమోదు చేశారు? ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయి?' అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్నికలకు పోలీసు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎదుర్కోవాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద నిఘా ఉంచి ఎవరైనా మద్యాన్ని నగదు అనుమతులు లేకుండా తరలిస్తుంటే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని గౌరవంగా విచారించి వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిఐ శ్రీహరిని, ఎస్ఐ వెంకట నరసింహులును ఆదేశించారు. రాబోయే ఎన్నికల సందర్భంగా తనిఖీలు పకడ్బం దీగా నిర్వహించాలన్నారు. మద్యం, నగదును ఎవరైనా తరలిస్తుంటే వారిని వెంటనే అదుపులోకి తీసు కొని విచారణ జరిపి కేసు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డిఎస్‌పి డిఎస్‌పి ఉమామహేశ్వరరావు

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపడమే ధ్యేయం

కేశవరెడ్డి విద్యా సంస్థల అధినేత కేశవరెడ్డి

ప్రజాశక్తి -రేణిగుంట : విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం నింపడమే ధ్యేయమని అందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కేశవరెడ్డి విద్యాసంస్థల అధినేత కేశవరెడ్డి పేర్కొన్నారు. రేణిగుంట మండలంలోని కుక్కల దొడ్డిలోని కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలు, పాటల కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఆటలు ఆడించారు. విద్యార్థులు నాటికలు, ఏక పాత్రలు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఉన్నత పాఠశాలకు మార్పు చెందుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థి విద్యా వికాసానికి దోహదపడతాయన్నారు. విద్యార్థి వికాసానికి ఆట పాటల ద్వారా నూతన పద్ధతులతో విద్యను అందిస్తే వారు విద్య పట్ల ఆసక్తి కనబరుస్తారన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థి తన స్థానాన్ని పదిలపరుచుకోవాలంటే నిరంతర పరిశీలన శక్తి ఎంతో అవసరమని వారు వివరించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఈ సందర్భంగా కేశవరెడ్డి విద్యాసంస్థల ఫౌండర్, ఛైర్మన్ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థినులు

వైసిపి నాయకుల ప్రచారం

పజాశక్తి- నారాయణవనం: నారాయణవనం-1 సచివాలయ పరిధిలో ఎంపీపీ దివాకర్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు అన్నాదొరైల ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగడానికి మళ్లీ జగన్ విజయానికి కృషి చేయాలని కోరారు. నారాయణవనం-1 సచివాలయ పరిధిలో అధిక సంఖ్యలో మరమగ్గ కార్మికులకు యూనిట్‌కు ఒక్క రూపాయిని జగన్ ప్రభుత్వం తగ్గించడంతో రెండు మగ్గాలున్న కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల మేర విద్యుత్ బిల్లు తగ్గిందన్నారు. అర్హత ఉన్న కార్మికులందరికీ నేతన్న నేస్తం, వైఎస్సార్ పింఛను కానుకను వైసిపి ప్రభుత్వం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దివాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అన్నాదురై. సర్పంచ్ ధర్మయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం: ఈ ఎన్నికల్లో వైసిపి విజయానికి ఐక్యంగా కృషి చేయాలని చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు. రాయల చెరువు కట్టకింద ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో రామచంద్రాపురం, కుప్పం బాదూరు, నెత్త కుప్పం, నెనూరు డివిజనల్ స్థాయి కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తన గెలుపునకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగన్ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చిట్టతూరు కాల్లేపల్లి గ్రామానికి చెందిన కొంతమందికి వైసీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, సీనియర్ నాయకులు అత్తూరి దామోదర్ రెడ్డి,భాను కుమార్ రెడ్డి, పి బాబు యాదవ్, టీ గిరిధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సిద్ధారెడ్డి, ఎన్ యోగానంద రెడ్డి, భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం తొర్రూరులో స్థానిక వైసిపి ప్రజా ప్రతినిధులు ఆ పార్టీ శ్రేణులతో కలసి నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రోజా సోదరులు వై రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి యోగ క్షేమలను తెలుసు కుంటూ జగన్ సంక్షేమ పథకాలను వారికి వివరించి మరోసారి జగన్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. రోజాకు మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. కరపత్రాలు అందించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పుత్తూరు రూరల్ మండల నాయకులు మునివేలమ్మ. సర్పంచులు. ప్రజా ప్రతినిధులు వైసిపి కన్వీనర్ జె సిఎస్ కన్వీనర్ వైసిపి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న రోజా సోదరులు రాం ప్రసాద్‌రెడ్డి

జగన్‌ది శాశ్వత అభివృద్ధి: ఆర్ కృష్ణయ్య

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారికి శాశ్వత అభివృద్ధి చూపారని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. తిరుపతిలోని ఓ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బీసీ మైనారిటీలకు 'అది చేస్తాం.. ఇది చేస్తాం..' అంటూ రాజకీయ పార్టీలు అబద్ధపు వాగ్దానాలు ఇచ్చాయని, కానీ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాలకు శాశ్వత అభివృద్ధికి పునాదులు వేశారన్నారు. వెనుకబడిన వర్గాల వారిని ఇతర పార్టీలు ఓటర్లుగానే చూశారని, వారి జీవితాల్లో మార్పు రావాలని కృషిచేసి ప్రణాళి బద్ధకంగా వారి అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. విద్య ద్వారా పేదల కుటుంబాల్లో మార్పు వస్తుందని భావించి, కార్పొరేట్ విద్యను పేదల వద్దకు చేర్చిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. అమ్మ ఒడి, చేయూత, పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్స్ వంటి పథకాలు ద్వారా సామాన్యులకు సైతం విద్యను అందించి, వారిని విజ్ఞాన వంతులను చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టీ పుల్లయ్య, శాకం ప్రభాకర్, మస్తానమ్మ, వాసు యాదవ్, అరుణ్ యాదవ్, బాబు యాదవ్, లడ్డీ వెంకటేష్, జీవరత్నం, ఉదయగిరి రమేష్, కార్పొరేటర్ నారాయణ పాల్గొన్నారు.

'ఆంజి'కి మోస్ట్ పాపులర్ రెస్టారెంట్ అవార్డు

పలువురి అభినందనలు

ప్రజాశక్తి - తిరుపతి: రెడ్ ఎఫ్ఎం బిజినెస్ బ్రిలియన్స్ అవార్డ్స్ 2024 లో మోస్ట్ పాపులర్ రెస్టారెంట్ ఇన్ తిరుపతి అవార్డు అందుకున్న చిల్లీస్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత ఆంజికి పలువు రు అభినందనలు తెలిపారు. అవార్డు లభించడం ఎంతో ఆనందంగా వుందని తమ అన్నకు హృదయ పూర్వక శుభాకాంక్షలని వారు తెలిపారు.

అవార్డు పొందిన ఆంజిని సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

రామచంద్రాపురంలో

ప్రజాశక్తి -రామచంద్రాపురం: (తిరుపతి రూరల్): టిడిపి ఆవిర్భావ దినోత్సవం చంద్రగిరి నియోజకవర్గం తనపల్లిలో మాజీ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకటమణి ప్రసాద్(నాని) పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్‌టిఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త దేవర మనోహర్, జనసేన వీర మహిళ బీగాల అరుణ, మండల టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్ నాయుడు, కృష్ణమూర్తి రెడ్డి, బిరుదుల భాస్కర్ రెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చి నాయుడు కండ్రిగ మండల టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మన్ కన్నయ్య నాయుడు మండల వైస్ ప్రెసిడెంట్ మునిరాజా, భాస్కర్ యాదవ్, వెంకటాచలం, మధు నాయుడు, ముని సుబ్బయ్య, గోపయ్య , మల్లికార్జునయ్య పాల్గొన్నారు.

కెవిబిపురం: కెవిబిపురం మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు రామానుజన్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాయపేడు సర్పంచ్ బాలాజీ, ఆ పార్టీ తిరుపతి పార్లమెంటు రైతుసంఘం అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రామచంద్రయ్య, వాణిజ్య విభాగం అధ్యక్షులు చంద్రయ్య నాయుడు, మాజీ సర్పంచ్ చెంగారెడ్డి, సీనియర్ నాయకులు శివరావ్ రెడ్డి, టిఎన్‌టియుసి కార్యదర్శి వెంకటేష్ బాబు, వెంకటేష్, మురుగా రెడ్డి, శంకర్ ప్రసాద్, తిరుపాల్ నాయుడు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : పట్టణ టిడిపి అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయ ఆవరణలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పుత్తూరు పట్టణ, రూరల్ మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఆ పార్టీ గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ఎన్‌టిఆర్ విగ్రహానిక పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు, చెంచురామయ్య, శ్రావణి, లీలావతి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో

పిచ్చాటూరు: స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మన్, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఇలంగోవరెడ్డి, పద్దు రాజు, రామచంద్ర రాజు, జయచంద్ర నాయుడు, భాస్కరన్ , ఆరుల్ ప్రకాష్, రవి, వాసు, ఢిల్లీ బాబు, భర్త రెడ్డి, మణి గండ, మునుస్వామి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవం శ్రీకాళహస్తిలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొదట ఎన్టీఆర్ భవన్ లో టీడీపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి టీడీపీ శ్రేణులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు ప్రసాద్, గాలి చలపతినాయుడు, విజయకుమార్, దశరథాచారి, చెంచయ్యనాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, మునిరాజానాయుడు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL 1ST CLASS MAGISTRATE PUTTUR
O.S.NO.236/2023
BETWEEN:
K.Kumar Reddy, ... Plaintiff
AND:
Rachuri Paramjyothiprameela ... Defendant
SUMMONS TO DEFENDANT
Rachuri Paramjyothiprameela, W/o. C. Krishnaiah, Hindu, aged about 59 years, Housewife, Aadhar No.241009588133, D.No.3-27, Annamaiah Nagar, Sai Nagar Panchayath, Avilala Post, Tirupati Rural Mandal, Tirupati District ... Defendants
Please take summons that, the above case was filed by the plaintiff as against you under specific performance of contract in the above court and the same is posted on: 22.04.2024. Hence you are hereby directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.
Hg.Date:22.04.2024
G.Raja Reddy, B.Com, L.L.B,
P.Kumarvel, B.Com, L.L.B.,
Advocates, Puttur

IN THE COURT OF THE IV ADDIONAL DISTRICT JUDGE:: TIRUPATI
O.S.No.56 of 2023
Chaintalapuram Giri Varma ....Plaintiff
AND
1. V.Charulatha
2. P.Nagamani (Ex-parte)
3. P.Venkata Subba Lakshmi
4. C.Uma Maheswara Reddy
5. P.Sesha Saina Reddy ....Defendants
NOTICE TO DEFENDANT NO:3
P.Venkata Subba Lakshmi, W/o. P.Renukarjuna Reddy, D.No.512, 1st Floor, Bavani Nagar, Tirupati Urban Mandal, Chittoor District.
Sir/Madam
Please take notice that the above suit was filed by the Plaintiff for declaration of title and the same has been posted on 08.04.2024 for your appearance. Please attend on that day before the above said court by 10:30 am and file your objections if any. Otherwise the matter will be decided exparte.
Hearing Date: 08.04.2024
Sd
V.SUDHAKAR
Advocate for Plaintiff
TIRUPATI, Cell: 9393605963

IN THE COURT OF THE IV ADDIONAL DISTRICT JUDGE:: TIRUPATI
I.A. No: 110 of 2023,
O.S.No.56 of 2023
Chaintalapuram Giri Varma ....Petitioner
AND
1. V.Charulatha
2. P.Nagamani (Ex-parte)
3. P.Venkata Subba Lakshmi
4. C.Uma Maheswara Reddy
5. P.Sesha Saina Reddy ....Respondents
NOTICE TO RESPONDENT NO:3
P.Venkata Subba Lakshmi, W/o. P.Renukarjuna Reddy, D.No.512, 1st Floor, Bavani Nagar, Tirupati Urban Mandal, Chittoor District.
Sir/Madam
Please take notice that the above I.A. was filed bythe petitioner for not to alienate the petition schedule property and the same has been postged on 08.04.2024 for your appearance. Please attend on that day before the above said court by 10:30am and file your objections if any. Otherwise the matter will be decided exparte.
Hearing Date: 08.04.2024
Sd
V.SUDHAKAR
Advocate for Petitioner
TIRUPATI, Cell: 9393605963